# నేటి నుంచి ప్రారంభం కానున్న అహోబిలం బ్రహ్మోత్సవాలు




అహోబిలం క్షేత్ర ఆలయం దృశ్యం

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల

మంగళవారం | 04 మార్చి 2025 పేజీలు 8

## ఇంటర్ సెకెండ్ ఇయర్‌లో
# పది మంది విద్యార్థులు డీబార్

- 336 మంది విద్యార్థులు గైర్హాజరు
- పార్కింగ్ వ్యవస్థ లేక ఇబ్బందులు పడ్డ తల్లిదండ్రులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ సెకెండ్ ఇయర్ పరీక్షలలో సోమవారం జరిగిన మొదటి పరీక్షలో చూచిరాతకు పాల్పడి పది మంది విద్యార్థులు డీబార్‌కు గురయ్యారు. జిజెసి పత్తికొండలో ఆరుగురు విద్యార్థులు, ఏపి మోడల్ మోడల్ స్కూల్ పత్తికొండ,ప్రభుత్వ జూనియర్ కళాశాల గోనెగండ్ల, ఎమ్మిగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల,నన్నూరులోని నారాయణ జూనియర్ కళాశాలలో ఒక్కొక్కరు చొప్పున డీబార్ అయ్యారు. జిల్లా వ్యాప్తంగా 20,506మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 20,160మంది పరీక్షకు హాజరు కాగా 336మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్ బోర్డు ప్రాంతీయ అధికారి గురువయ్య శెట్టి తెలిపారు. మిగతా 2లో



పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

- శుభ్రంగా ఉంచకపోతే షోకాజ్ నోటీసులు
- గ్రామాలను శుభ్రంగా ఉంచుకోమని చెప్పి మన కార్యాలయమే ఇలా ఉంటే ఎలా..?

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లా ఉన్నతాధికారులు ఉండే కార్యాలయం అపరిశుభ్రంగా ఉండడంపై కలెక్టర్ రంజిత్‌బాషాతీవ్రఆగ్రహంవ్యక్తం చేశారు. టీ తాగిన పేపర్ కప్పులు కిటికిల్లో నుండి కలెక్టరేట్ ఆవరణలోకి మిగతా 2లో

## కలెక్టరేట్ పరిసరాల అపరిశుభ్రత పై
# కలెక్టర్ ఆగ్రహం



ప్రజల నుండి వినతులు తీసుకుంటున్న కలెక్టర్ రంజిత్ బాష( ఇక్కడ వయసు మళ్ళిన వారైనా నిలబడి సమస్య చెప్పుకోవలసిందే )

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలోని చిన్నవంగలి గ్రామం ఉద్యాన పంటలకు పెట్టింది పేరుగా పేరుగాంచింది.గ్రామంలో రైతులు ఎక్కువ శాతం ఉద్యానవన పంటలైన పసుపు, అరటి, బొప్పాయి తదితర మిగతా 6లో

- ఉద్యానవన పంటలకు చిన్న వంగలి గ్రామం పెట్టింది పేరు..
- ఉద్యానవన పంటల సాగుతో ఆదర్శంగా నిలుస్తున్న చిన్న వంగలి గ్రామ రైతులు..
- గత 20 సంవత్సరాలుగా పూల పంటల సాగు, బంతి, చామంతి, మల్లే, సన్నజాజి, సంపంగి రకాల పూలు.. మాసుపత్రి, లైన్ ఆకు సాగు..
- వివిధ పూల పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న కౌలు రైతు దస్తగిరి..

# హార్టికల్చర్ పంటల సాగుతో అధిక లాభాలు



సాగు చేసిన పూల పంటను చూపిస్తున్న కౌలు రైతు దస్తగిరి

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన
# కెఎంసి పిజి విద్యార్థులు

అన్నీ విభాగాల్లోనూ స్టేట్ ర్యాంకులు

విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ

6లో



సర్జరీ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ డా. విష్ణువర్ధన్‌రెడ్డి



ఫార్మాకాలజీ విభాగం డాక్టర్ శివరంజని (స్టేట్ ఫస్ట్ ర్యాంకు థియరీ)



ఫోరెన్సిక్ మెడిసిన్ నుండి డాక్టర్ అభినయ్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్

## పొగాకు కోతకై
# వలస వెళ్ళిన కూలీలు

7లో

## సిపిఎం నాయకులపై
# భూఆక్రమణ కేసు నమోదు

7లో

# నేటి నుంచి ప్రారంభం కానున్న అహోబిలం బ్రహ్మోత్సవాలు











**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** పుణ్యక్షేత్రమైన అహోబిలంలో మార్చి 4 నుంచి 15 వరకు అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మఠం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మణియందర్/అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్ లు తెలిపారు. ఎగువ అహోబిలంలో మార్చి 3 నుంచి 14వరకు, దిగువ అహోబిలంలో మార్చి 4 నుంచి 15 వరకు బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఎగువ అహోబిలంలో: మార్చి 3న సెల్వర్ కుత్తు ఉత్సవం, 4న అంకురార్పణం, 5న ఉదయం ధ్వజారోహణం, మధ్యాహ్నంఅభిషేకం, సాయంత్రం భేరిపూజ, రాత్రి సింహవాహ నం, 6న ఉదయం హంసవాహనం, మధ్యాహ్నం అభిషే కం, సాయంత్రం సూర్యప్రభవాహనం, 7న ఉదయం ఉత్స వం, మధ్యాహ్నం అభిషేకం, రాత్రి హనుమంతవాహనం, 8న ఉదయం శేషవాహనం, మధ్యాహ్నం అభిషేకం, రాత్రి చంద్రప్రభ వాహనం, 9న ఉదయం ఉత్సవం, మధ్యాహ్నం అభిషేకం, రాత్రి శరభవాహనం, 10న ఉదయం ఉత్సవం, మధ్యాహ్నం అభిషే కం, రాత్రి పొన్నచెట్టు వాహనం, 11న ఉదయం తిరుమంజనం, సాయంత్రం గజవాహనం, రాత్రి తిరుకళ్యాణోత్సవం, 12న ఉదయం ఉత్సవం, మధ్యాహ్నం తొట్టి తిరుమంజనం, రాత్రి అశ్వవాహన ం, 13న ఉదయం రథోత్సవం. మధ్యాహ్న ం అభిషేకం, 14న ఉత్సవం, సాయంత్రం ద్వాదశారాధ నం, పుష్పయాగం, రాత్రి గరుడోత్సవం, ధ్వజారోహణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అహోబిలమఠం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మణియందర్/అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్‌లు తెలిపారు.దిగువ అహోబిలంలో: మార్చి 4న సెల్వర్కుత్తు, 5న సాయంత్రం అంకురార్పణం. 6న ఉదయం ధ్వజారోహణం, మధ్యాహ్న ం అభిషేకం, సాయంత్రం భేరిపూజ, రాత్రి సింహవాహ నం, 7న ఉదయం హంసవాహ నం, మధ్యాహ్నం అభిషే కం, రాత్రి సూర్యప్రభవాహనం, 8న శ్రీయోగానృసింహ గరుడవిమానం, మధ్యాహ్నం అభిషేకం రాత్రి హనుమంత వాహనం, 9న ఉదయం శేషవాహనం, మధ్యాహ్నం అభిషేకం. రాత్రి చంద్రప్రభవాహనం, 10న ఉదయం మోహినీ అలంకా రం, మధ్యాహ్నం అభిషేకం, రాత్రి శరభవాహనం,11న ఉదయం వేణు గోపాలస్వామి అలంకారం, చూర్ణాభిషేకం, మధ్యా హ్నం అభిషేకం, రాత్రి పొన్నచెట్టువాహనం, 13న ఉదయం కాళింగనర్ధనోత్సవం, మధ్యాహ్నం అభిషేకం, సాయంత్రం తొట్టితిరుమంజనం, రాత్రి అశ్వవాహనం, 14న ఉదయం రథోత్సవం, సాయంత్రం ఉత్సవం, 15న ఉదయం ఉత్సవం, తీర్థవారిచక్రస్నానం, సాయంత్రం ద్వాదశారాధ నం, పుష్పయాగం, రాత్రి గరుడోత్సవం, ధ్వజారోహణ ం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అహోబిల మఠం జనరల్ మేనేజ ర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మణియందర్/ అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్‌లు తెలిపా రు. మార్చి 16 నుంచి 18వరకు తెప్పోత్సవం:పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలోమార్చి 16 నుంచి 18వరకు మూడురోజుల పాటు తెప్పోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అహోబిల మఠం జనరల్ మేనేజ ర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మణియందర్/ అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్‌లు తెలిపారు.





## ఇంటర్ సెకెండ్ ఇయర్‌లో పది మంది విద్యార్థులు డీబార్

**(మొదటి పేజి తరువాయి)**

నగరంలోని 32పరీక్షా కేంద్రాలలో ప్రధానంగా పాతనగరంలోని పలు పరీక్ష సెంటర్ల వద్ద ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పార్కింగ్ ఉన్న స్థలాల్లో కళాశాల యాజమా న్యాలు నిరాకరించడంతో తల్లిదండ్రులు బాహాటంగానే విమర్శలు చేశారు. అధికారు లు స్పందించి సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.



కూతురుకు ధైర్యం చెబుతున్న తండ్రి

## విద్యాభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

**ఆలూరు, మేజర్ న్యూస్ :** విద్యాభివృద్ధికి అధికారులు ప్రత్యేక కృషి చేయాలని టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ విద్యాశాఖ అధికారులు కు విన్నవించారు.సోమవారం ఆలూరు ప్రత్యేక అధికారిగా నియామ కం అయిన అజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి కూటమి ప్రభుత్వం రద్దు చేసిన పాఠశాలల విలీనం జీవో ను అంద జేశారు.మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తానని ప్రకటించడం హర్షణీయమన్నారు.విద్యా వ్యవస్థ ను గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం విద్యా భివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు.తల్లికి వందనం కూడా ప్రతి విద్యార్థికి అందిస్తామని సిఎం ప్రకటించి బడ్జెట్ లో కూడా నిధులు కేటాయించారన్నారు.ఆయన వెంట ఆలూరు ఎంఈఓ- 2 చిరంజీవి రెడ్డి,విద్య శాఖ అధికార్లు అన్నారు.



విద్యాధికారులతో మాట్లాడుతున్న వీరభద్ర గౌడ్,

# కలెక్టరేట్ పరిసరాల అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం

**(మొదటి పేజి తరువాయి)**

విసిరేయడం... చెత్తను కార్యాలయం బయటే వేయడం... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న కనీస జ్ఞానం కూడా అధికారులకు లేదా? అని ఆయన ప్రశ్నించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పే మనమే మన కార్యాలయాలను ఇలా ఉంచుకోవడం ఏమిటని ఆయా కార్యాలయాల ఉన్నతాధికారులను ఆయన నిలదీశా రు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛతా దివస్ లు నిర్వహించుకోమని ఆదేశించే మన కార్యాలయాలే ఇలా ఉంటే ప్రజలకు శుభ్రంగా ఉండాలని ఎలా చెప్పగలమని ఆయన ప్రశ్నించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ ఆవరణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాల క్యారిడార్లు, కలెక్టర్ ఆవరణ అపరిశుభ్రంగా ఉండడాన్ని గుర్తించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కార్యాలయ క్యారిడార్లు, కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచని వారికి షోకాజ్ నోటీసు లు ఇవ్వాలని డిఆర్వోను ఆయన ఆదేశించారు. షోకాజ్ నోటీసులకూ స్పందించకపోతే జరిమానాలు కూడా తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాల ముందు చెత్త వేసేందుకు పెద్ద పెద్ద బకెట్‌లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్వోను ఆయన ఆదేశించారు.

**నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించండి**

పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధింత అధికారులను జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరి యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంత రం ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులను సమీక్షించారు. పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అదే విధంగా రీఓపెన్ అయిన అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గడువులోగా అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

**మహిళా వికలాంగులకు వసతి గృహాలు ఏర్పాటు చేయించండి.:**

విభిన్న ప్రతిభావంతులైన మహిళా వికలాంగులకు కర్నూలు జిల్లాల వసతిగృహాలు ఏర్పాటు చేయించాలని విభిన్న ప్రతిభావంతుల యువసేన అధ్యక్షుడు బోయ రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు మాదిగ దేవేంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మనోహర్‌బాబు తదితరులు కలెక్టర్‌ను కోరారు. పిజిఆర్ఎస్‌లో వారు వినతిపత్రం సమర్పించారు. ఇతర జిల్లాల్లో ఇలాంటి ఏర్పాట్లు ఉన్నాయని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

**మాస్టర్ కళాశాల నుండి మురుగునీరు రోడ్లపైకి వస్తోంది: ఎస్ఆర్ నగర్ వాసులు :**

ఎస్ఎస్ఆర్ నగర్‌లో ఉన్న మాస్టర్స్ జూనియర్ కళాశాలలో 500 మంది విద్యార్థులున్నారని, ఈ కళాశాల నుండి మురుగునీరు కాలనీలో రోడ్లపైకి వస్తోందని చర్యలు తీసుకోవాలని ఎస్ఆర్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి బి.వేణుగోపాల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

**దెబ్బతిన్న రోడ్డును వేయించండి : బేతంపల్లె ప్రజలు**

దేవనకొండ మండలం బేతంపల్లె గ్రామానికి వెళ్లే రహదారి లారీలు ఎక్కువగా తిరుగుతుండడం వల్ల దెబ్బతిన్నదని, దీంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని, రహదారి వేయించాలని బిసి యూత్ ఫెడరేషన్ ఏపి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు అశోక్, బేతంపల్లె గ్రామానికి చెందిన పగడాల ఆనంద్‌బాబు, బి.రవిరాజు తదితరులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

# నేడు శ్రీ గాదిలింగేశ్వర స్వామి జోడు రథోత్సవాలు

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో కొలువైన శ్రీ గురు సిద్దేశ్వర స్వామి,శరణ గాదిలింగేశ్వర స్వామి రథోత్సవం నేడు కర్ణాటక,ఆంధ్ర భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుగనట్లు నిర్వాహకులు తెలిపారు.నేడు జోడు రథోత్స వాలు నిర్వహించగా బుధవా రం ఉత్సవ ముగింపు పూర్ణాహుతి కార్యక్ర మం నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు. శ్రీ గాదిలింగేశ్వర స్వామి పూర్వం కంబలి చేతపట్టి ప్రజలకు తన మహిమలను ఎన్నో చూపించారు. గాదిలింగేశ్వర స్వామి జిల్లా లో హుచ్చు వీరప్ప తాత, శలువప్ప, చింత లముని నల్లా రెడ్డి స్వాములతో సమకాళి కుడిగా తమ మహిమలను చూపారని కంబలి కింద పరచి తాను ఎక్కడికి వెళ్ళా లో చెబితే అక్కడికి వాహనం లా వెళ్ళేదాని అటుగా హుచ్చు వీరప్ప తాత మొండి గో డపై కూర్చొని వెల్లు అంటే గోడ వాహనం లా కదిలేదని నల్లారెడ్డి స్వామి పులిపై స్వారీ చేసేవారని ఇలా పురాతన కాలంలో భక్తుల కష్టాలు తీరుస్తూ వారిని అదుకునేవారని తెలిపారు. గాదిలింగేశ్వర స్వామి మహ త్యంతో గురువు సిద్దేశ్వర స్వామి లకు గుర్తుగా దేశంలో పూరీ జగన్నాథ రథం తర్వాత గూల్యం లో జోడు రథోత్సవాలు నిర్వహిస్తారు. నేడు జరగనున్న



రథోత్స వానికి డిఎస్పీ వెంకట రామయ్య ఆదేశాలతో సిఐ వెంకటా చలపతి,ఎస్సై చంద్రలు పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహిస్తామన్నారు.

# అనుమతులు లేకుండా రెడీమిక్స్ కాంక్రిట్

**– ప్లాంట్ నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణంలో టీడ్కో గృహా సముదాయం వద్ద ఏలాంటి అనుమతులు లేకుండా రెడి మిక్స్ కాంక్రిట్ ప్లాంట్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, నాగరాజు, వెంకటేష్, తదితరులు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, టీడ్కో గృహాల నిర్మాణం కొరకు అప్పట్లో ఏర్పాటు చేసుకున్న రెడిమిక్స్ కాంక్రిట్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే టీడ్కో గృహాల నిర్మాణం కొరకు కాకుండా సంబంధిత కాంట్రాక్టర్ ప్రైవేట్ వ్యక్తుల బిల్డింగ్



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

నిర్మాణాల కొరకు రెడీ మిక్స్ కాంక్రిట్ తయారు చేసుకొని వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ ప్లాట్ నిర్మాణం కొరకు ప్రభుత్వం ద్వారా పొల్యూషన్ సర్టిఫికెట్, ఫ్యాక్టరీ లైసెన్స్, లెటర్ లైసెన్స్ లాంటివి తీసుకోకుండా వ్యాపారం చేసుకోవడం జరుగుతుందన్నారు. కావున అధికారులు విచారించి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెడిమిక్స్ కాంక్రిట్ ప్లాంట్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మిస్సింగ్ కేసు నమోదు



మిస్సింగ్ అయిన యువకుడు దామోదర్ (ఫైల్‌ఫోటో)

**ప్యాపిలి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఏనుగు మర్రి గ్రామానికి చెం దిన అడికె శ్రీనివాసులు, లింగమ్మల దంపతుల కుమారుడు 29 సంవత్సరాల వయస్సు గల అడికె దామోదర్ అనే యువకుడు మిస్సింగ్ అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అడికె దామోదర్ బీటెక్ పూర్తి చేసి, జాబ్ సర్చింగ్ కోసం గతనెల 16వ తేదిన వెళ్తున్నానని తల్లిదండ్రులకు చెప్పి వెళ్ళాడని, తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై మధుసూదన్ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# డోన్ విద్యుత్ ఈఈగా కమలాకర్‌రావు



డోన్ విద్యుత్ ఈఈగా బాధ్యతలు చేపట్టిన జి.కమలాకర్‌రావు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** డోన్ విద్యుత్ ఈఈగా జి.కమలాకర్‌రావు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన చిత్తూరు జిల్లాలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్ ఆర్ డి లో విధులు నిర్వహిస్తు న్నారు. పదోన్నతిలో భాగంగా సోమవారం డోన్ విద్యుత్ ఈఈగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం విద్యుత్ సిబ్బంది, ఏఈ నాగేశ్వరరెడ్డి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర, జేఈలు నాగరాజు, శివ, జెఏఓ ఆదిలక్ష్మిలతోపాటు పలు కార్మిక సంఘాలు శుభాకాంక్షలు తెలిపారు.

# వన్యప్రాణులను రక్షించుకోవడం మనందరి బాధ్యత

**కర్నూలు జిల్లా అటవీశాఖ అధికారులు**



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అటవీశాఖ అధికారులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** వన్యప్రాణులను సంరక్షించుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కర్నూలు జిల్లా అటవీశాఖ అధికారులు పి.శ్యామల, జి.విజయ్ కుమా ర్‌లు అన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సాన్ని పురస్కరించుకొని సోమవారం దిన్నెదే వరపాడు శ్రీచైతన్య స్కూల్ నందు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, వన్యప్రాణులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కర్నూలు అటవీశాఖ సిబ్బంది బి.ఓబులేసు, లక్ష్మయ్య, ఆర్.రేణుక, టి.శకుంతలమ్మ, కె.కృష్ణ, నాగేష్, రామచంద్రుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పింఛన్ పంపిణీలో ప్యాపిలికి 15వ స్థానం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పింఛన్‌దారులకు అందించిన పింఛన్ పంపిణీలో సోమవారం రెండో రోజుకు ప్యాపిలి మండలం 15వ స్థానం దక్కించుకుందని ఎంపిడిఓ కార్యాలయ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం మద్యాహ్నం 2:00 గంటల సమయానికి 8,820 మందికి పించన్లు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో 97.43శాతం పంపిణీ పూర్తి కాగా, నంద్యాల జిల్లాలోనే ప్యాపిలి మండలం 15వ స్థానంలో నిలిచిందన్నారు.


## ADONI MUNICIPALITY

e-Procurement Tender Notice

**Roc.No.29I2024-25-E1** **Dated: 01-03-2025**

Invites Tender Notice under General Funds 2024-25

Down loading Start date and Time : 03-03-2025@10.00 AM

Down loading End date and Time : 20-03-2025@ 3.00 PM

For further details the tenderer may visit e-procurement platform on **www.tender.apeprocurement.gov.in** or Cell No.98499 05859

**Commissinor**
**Adoni Municipality.**


# మహిళా సాధికారత వారోత్సవాలు

**– ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించిన జిల్లా పోలీసులు**



యోగా కార్యక్రమంలో పాల్గొన్నా ఎస్డీపీవో మందా జావళి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మహిళా సాధికారత వారోత్సవాలు జిల్లా పోలీసులు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ కార్యాలయంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్త ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో జిల్లా అడిషనల్ ఏప్పీ అడ్మిన్ యుగంధర్‌బాబు, నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మందా జావళి ఆల్ఫ్రేన్స్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం మైదానంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే జిల్లాలోని పోలీస్ స్టేషన్లపరిధిలో మహిళా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక యోగా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల భద్రత, రక్షణకు తీసుకొంటున్న చర్యలు, స్వీయ రక్షణ సామర్ధ్యాన్ని పెంపొందించడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. యోగా, మెడిటేషన్ అభ్యసించడం ద్వారా ఒత్తిడిని జయించి ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు. మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, మానసికంగా ధృడంగా తయారవుతారని అన్నారు.

# కౌమార దశపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫిజియోథెరపీ, యోగా నిపుణులు చిత్ర జలాల్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామకృష్ణా డిగ్రీ కళాశాలలో రుతుక్రమం మరియు నా ఫ్రెండ్ అనే అంశం, కౌమార దశపై అవగాహన కార్యక్రమాన్ని గ్లోబర్ హంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫిజియోథెరఫీ, యోగా నిపుణులు చిత్ర జలాల్ మాట్లాడుతూ పిల్లలు యుక్తవయస్సులోకి ఏలా ప్రవేశిస్తారనే దానిపై బాలికలనుద్దేశించి మాట్లాడారు. పిల్లల వయస్సును బట్టి తల్లిదండ్రులతో పిల్లల సంబంధాలు ఏలా మారుతాయో వివరించారు. అలాగే మహిళల్లో పునరుత్పత్తి దశ గురించి తెలిపారు. మొదటి సంవత్సరం అమ్మాయిలందరికీ రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పలు ప్రశ్నలకు, సందేహాలకు విద్యార్థులకు నివృత్తి కల్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణా డిగ్రీ కళాశాల ఎస్టేట్ మేనేజర్ ఏఎస్ ప్రగతి, అధ్యాపకులు శ్రావణికుమారి, రత్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు




కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని తెదేపా కార్యాల యం ఆవరణంలో సోమవా రం శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అన్నార పు శేషి రెడ్డి ఆధ్వర్యంలో, పట్టణ అధ్యక్షులు ఖలీలుల్లా ఖాన్, మాజీ సర్పంచు అబ్దుల్ కలాం, డా.జాకీర్ హుస్సేన్, మండ్ల శంకర్ రెడ్డి, సంజీవరాయ ప్రసాద్, రాము, సయ్యద్, భూపాల్ చౌదరి, సూర్యనారాయణ రెడ్డి, మద్దెల శంకర్ రెడ్డి, కూటమి నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే ఎంపీడీఓ కా ర్యాలయం ఆవరణలో అధికారులతో కలిసి తెదేపా నాయకులు మొక్కలు నాటారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు, రోగులకు ఐటీడీపీ నాయకులు షేక్ హుస్సే న్‌సాబ్ ఆధ్వర్యంలో సభ్యులు ముజీబ్, రసూల్, మనోహర్ పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

# పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారిణి శాంతికళ

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో భర్తీ చేయబోవు ఏవేని ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన భర్తీ ప్రక్రియ పారదర్శకంగా చేపడుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శాంతికళ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా మెరిట్ ఆధారంగానే భర్తీ చేయబడునన్నారు. అలాగే ఉద్యోగాలను ఇప్పిస్తాము అనే దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు.

సూర్య



# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయండి



దివ్యాంగులకు మూడుచక్రాలను పంపిణీ చేసిన కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు చక్రాల సైకిళ్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వికలాంగ లబ్ధిదారులకు వీల్‌చైర్‌ను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో వికలాంగులకు వీల్‌చైర్లు, దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీల్‌చైర్ కావాలని దరఖాస్తు చేసుకున్న 5మంది వికలాంగుల లబ్ధిదారులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో వీల్ చైర్ రూ.8వేలు విలువల గల 5వీల్ చైర్లను 5మంది వికలాంగల లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఆరుమంది దివ్యాంగ విద్యార్థులకు రూ.30వేలు విలువ చేసే ల్యాప్‌ట్యాప్‌లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన కోసం సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతోందని, ఈమేరకు అన్ని మండలాల్లో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కృషి చేస్తానని జిల్లా, డివిజన్, నియోజకవర్గ, మండలస్థాయి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

## బాల్య వివాహాలను నిర్మూలించండి

■ కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం అని తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్యా, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని తెలిపారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని కలెక్టర్ కోరారు..గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే



అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు "ఆడపిల్లను రక్షిద్దాం – ఆడపిల్లను చదివిద్దాం" అనే నినాదంతో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై జిల్లా కలెక్టర్ సంతకం చేసి, కలెక్టరేట్ ఆవరణ లో మొక్కలు నాటారు.. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో వెంకట నారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా అధికారులు కూడా సంతకాలు చేశారు.

## ప్రజా ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయొద్దు

– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్



బాధితుల సమస్యను వింటున్న ఎస్పీ

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండ విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో ఎస్పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. 30గొర్రెలు దొంగతనం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బెళగల్ మండలం,పోలకల్లు గ్రామానికి చెందిన జమ్మన్న ఫిర్యాదు చేశారు. కుమారుడు కనిపించడం లేదని ఎమ్మిగనూరు మండలం కందనాతి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

## వాణిజ్యరంగం విద్యార్థులు వ్యాపారంలో రాణించాలి



సమావేశాన్ని ప్రారంభిస్తున్న కట్టా వెంకటేశ్వర్లు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** వాణిజ్య విభాగంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వ్యాపార రంగంలో రాణించాలని యూనివర్సిటీ రిజస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ కెవిఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆద్వర్యంలో సోమవారం ట్రేడ్ ఫెస్ట్ 2025కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఇప్పటి నుంచే వ్యాపార మెళకువలు నేర్చుకోవడం వలన భవిష్యత్తులో ఆర్థికంగా వృద్ధిలోకి రావడానికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులలోని వ్యాపార నైపుణ్యాలను ప్రోత్సహించి పెంపొందించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దేవికారాణి,వాణిజ్య విభాగం, ఇతర విభాగాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు 196 దరఖాస్తులు



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించి రీ ఓపెన్ అయిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సరైన రీతిలో ఎండార్స్ చేయకపోవడం వల్లే పదేపదే దరఖాస్తులు వస్తున్నాయని సానుకూల దృక్పథంతో ఆలోచించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా ఈకార్యక్రమంలో 196మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

## జిల్లా ఎస్పీని కలిసిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మెన్ శివప్రసాద్



**హొళగుంద,మేజర్‌న్యూస్ :** కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటి ల్‌ను డిస్ట్రిబ్యూటరీ కమిటి ఛైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ సోమవారం ఎస్పీ కార్యలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీగా బాధ్యతలను చేపట్టిన ఆయనకు బోకేను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజికవర్గంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టిని సారించి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

– నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు



**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని వివిధ కాలనీలకు సంబంధించి వచ్చే వినతులను సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమీషనర్ యస్ రవీంద్రబాబు ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ అర్జీదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ యన్ చిన్నరాముడు,ప్రజారోగ్యాధికారి డాక్టర్ కె విశ్వేశ్వర్‌రెడ్డి,ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్,ఆర్ఓ జునైద్,ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి,టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులనే తిందాం.. ఆరోగ్యంగాఉందాం..!

– జిల్లా వ్యవసాయాధికారిణి పి.ఎల్ వరలక్ష్మి



ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆకుకూరలతో అధికారులు

**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులనే తిందాం.. ఆరోగ్యంగా ఉందాం..అని జిల్లా వ్యవసాయాధికారిణి పి.ఎల్ వరలక్ష్మి అన్నారు. జిల్లాలోని 25 మండలాల్లో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సమీపాన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నామని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ చంద్రశేఖర్‌కు తెలిపారు. 2024నవంబరు 11వ తేదీన కలెక్టరేట్ నందు ప్రకృతి వ్యవసాయ స్టాల్‌ను జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా ప్రారంభించారని ఈ స్టాల్స్‌లో అమ్ముతున్న గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారులు, అధికారులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కాయగూరలు,ఆకుకూరలు,పండ్లను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచి ఆరోగ్యకరమైన పరిస్థితులలో పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొని ప్రోత్సహిస్తున్నారని ప్రకృతి వ్యవసాయ రైతులు సంతోషం వ్యక్తం చేశారు

## వాల్మీకులను ఎస్‌టీలుగా గుర్తించేంత వరకు పోరాడుతాం

– విఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** వాల్మీకులను ఎస్‌టిలుగా గుర్తించేంత వరకు నిరంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడుతామని విఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ అన్నారు. సోమవారం వాల్మీకుల చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ వాల్మీకి బోయల ఎస్‌టి రిజర్వేషన్ బిల్లును బడ్జెట్‌లో ఆమోదించేలా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. వాల్మీకులపై జరుగుతున్న దాడులు,అక్రమ కేసులను అరికట్టాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడి వాల్మీకులను ఎస్‌టిలుగా గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.




కలెక్టరేట్ వద్ద నిరసన చేస్తున్న విఆర్‌పిఎస్ నాయకులు

# చెరువు భూములు ఆక్రమణపై చర్యలు

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



చెరువు భూములు ఆక్రమణలపై కలెక్టర్‌తో మాట్లాడుతున్న ప్రజలు

**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు మండలంలోని కడమలకాల్వ ప్రేమ చెరువును అక్రమణపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా తెలిపారు.సోమవారం సాయంత్రం మండలంలోని కడమలకాల్వ గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. రీ సర్వే పైన ఉన్న సందేహాలను అక్కడున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ చెరువు భూములు పలువురు అక్రమించారని కడమలకాల్వ ప్రజలు భూపాల్,పాపయ్య,తదితరులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. 150 ఎకరాలున్న ప్రేమ చెరువులో దాదాపు 60 ఎకరాలు ఆక్రమించారని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆక్రమిత భూమలపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఆక్రమిత భూములపై సర్వే చేసి చెరువు సరిహద్దులను ఏర్పాటు చేయాలని తహసీల్దారు పద్మావతి కి సూచించారు.గ్రామంలో ఆసైన్డ్ భూములు ఉన్న పేదవాళ్ళు ఎక్కువగా ఉన్నారని రీ సర్వే ద్వారా తమకు న్యాయం చేయాలని పలువురు కలెక్టర్ కి విన్నవించగా పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు.వీరి వెంట సర్వే శాఖ ఏ డి జయరాజ్,తహసీల్దారు పద్మావతి ,డిఐఓ రవీంద్ర పాల్,మండల సర్వేయర్ షాహిన్ పర్వీన్, వి ఆర్ ఓ వెంకటేశ్వర్లు ఏసుపాదం,విలేజ్ సర్వేయర్ ఫయాజున్ తదితరులు పాల్గొన్నారు.

**శివనంది,కృష్ణ నందిలో కలెక్టర్ ప్రత్యేక పూజలు :**



మండలంలోని ప్రముఖ క్షేత్రాలు శివ నంది, కృష్ణ నంది ఆలయాలలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు,అర్చకులు జిల్లా కలెక్టర్ కి స్వాగతం పలికారు.అనంతరం శివ నంది ఆలయంలో శ్రీ పార్వతీ శివబండీస్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఆలయ చరిత్రను కలెక్టర్ కి వివరించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న కొనేరుని బాగు పర్చాలని పలువురు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.చర్యలు తీసుకొని కోనేరు అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## కాసుల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న
# మత్స్యకార సంఘం సభ్యులు ?



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నతుంభళం గ్రామంలో ఉన్న స్థానిక రాయల చెరువులో అదే గ్రామానికి చెందిన కొంతమంది మత్స్యకార సంఘం సభ్యులు యధేచ్ఛగా క్యాట్ ఫిష్ తో పాటు ఇతరత్రా చేపల పెంపకం జరుగు తుందని ,ఈ క్యాట్ ఫిష్ చేపలకు ఆహరంగా గ్రామంలో మృతి చెందిన శునకాలను. గొర్రెలు. మేకలు. బర్రెల మాంసాన్ని రాయల చెరువు చేపల పెంపకం దారుల అందిస్తున్నా విషయం పై సోమవారం పెద్దకడుబూరు స్థానిక మండల తహాశీల్దారు కార్యాలయంలో జరిగే గ్రీవెన్సలో మండల తాహాశీల్దారుకుఫిర్యాదు చేసినట్లు అదే గ్రామానికి చెందిన బోయ కడుబూరి. కందనాతి మహదేవ్. చౌళ్ళలక్ష్మన్నలు సోమవారం విలేకరులకు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా మత్స్యకారులు సంఘం నాయకులు ఈక్యాట్ ఫిష్ ల పెంకంపై తెలుగు రాష్ట్రంల్లో నిషేధం ఉన్న చిన్నతుంభళం రాయలచెరువు మత్స్య కారుల సంఘం సభ్యలు మాత్రం ఏమాత్రం పట్టించుకోకుండా యధావిధిగా చెపల పెంపకాన్ని కొనసాగిస్తున్నారని వారు ఆరోపించారు. అంతేకాకుండా ఈ మత్స్యకారసంఘం సోసైటి సభ్యులు కాసుల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా ఈక్యాట్ ఫిష్ చేపలను తింటే క్యాన్సర్ తో పాటు ఇతర వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఒక వైపు ఆరోగ్య నిపుణులు హెచ్చ్ రిస్తున్న వారు మాత్రం పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ఈక్యాట్ ఫిష్ చేపల పెంకంపై జిల్లా మత్స్యశాఖా అధికారులకు పలు మార్లు విన్నవించినా వారు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా మత్స్యశాఖా అధికారులు స్పందించి చిన్న తుంభళం రాయల చేరువు మత్స్యకారులు సంఘం నాయకులుపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కు త్వరలోనే ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

**వివరణ :** చిన్నతుంభళం రాయలచెరువులో ఈక్యాట్ ఫిష్ లకు ఆహారంగా కుల్లిన జంతు మాంసాన్ని రాయల చెరువు మత్స్యకారుల సంఘం సభ్యులు అందిస్తున్నా విషయం పై మేజర్ న్యూస్ రిపోర్టర్ మండల తహాశీల్దారు గీతాప్రియ దర్శిని వివరణ కోరగా అందుకు అమె స్పందిస్తూ చెరువులోకుళ్ళిన వివిధ జంతువుల మాంసాన్ని క్యాట్ ఫిష్ చేపలకు ఆహారంగా అందిస్తున్నా మత్స్యకారులు సంఘం సభ్యులు పై జిల్లా కలెక్టర్. జిల్లా మత్స్యశాఖా అధికారులకు అదోని సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అమె సమాధానం ఇచ్చారు.




చిన్నతుంభళం రాయలచెరువులో క్యాట్ ఫిష్ చేపలకు జంతు కళేబరం

## బీసీ రుణాలు అర్హులకు ఇవ్వాలి

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో బిసి రుణాలు అర్హులైన వారికి ఇవ్వాలని అఖిల భారత బిసి రిజర్వేషన్ల పోరాట సమితి రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రకళ కలెక్టర్ రంజిత్ భాషాను కోరారు. సోమవారం కలెక్టర్‌రేట్‌లో కలెక్టర్ రంజిత్‌భాషాకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసి రుణాల కొరకు బడ్జెట్ పెంచాలన్నారు. బ్యాంకు అధికారులు బిసి ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. కావున బిసి రుణాలు పారదర్శకంగా పంపిణీ చేసి ఆదుకోవాలని ఆమె కోరారు.



## చిలకలడోన అంగన్‌వాడీ సెంటర్-1
# టీచర్‌పై విచారణ చేపట్టాలి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో అంగన్‌వాడి సెంటర్-1లో విధులు నిర్వహిస్తున్న టీచర్ సుందరమ్మపై విచారణ జరిపించి విధుల నుండి తొలగించాలని ఏబివిపి ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబివిపి నాయకులు మారుతి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశ పెట్టినట్టువంటి మెనూ ప్రకారం పాటించకుండా ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కడం జరుగుతుందన్నారు. నాణ్యమైన భోజనం అందించి వారికి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన అంగన్‌వాడి కార్యకర్తల బాధ్యత. అందుకు విరుద్ధంగా భోజనం, కోడిగుడ్లు అందించకపోవడం దారుణమన్నారు. ఇష్టారాజ్యం అంగన్‌వాడి టీచర్ విద్యార్థులకు వంట వండించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడి మీటింగ్ పేరుతో ఏలాంటి మూమ్మెంట్ లెటర్ లేకపోయినా, వెళ్ళిపోతుందని తెలిపారు. బాలింతలకు, చిన్న పిల్లలకు సరైన వంట వండించడం లేదన్నారు. 10మంది పిల్లలు ప్రతి రోజు అంగన్‌వాడికి హాజరైతే 30మంది హాజరైనట్లు రికార్డులో చూపిస్తుందన్నారు. అందుకే సంబంధిత అధికారులు విచారణచేపట్టి విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు పాల్గొన్నారు.

## గడ్డివాములు దగ్ధమైన బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి - బిజెపి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆలూరు రోడ్డులోని మేకవంక ప్రాంతంలో గడ్డివాములు దగ్ధమైన బాధిత రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి ఆధూరి విజయ్ కృష్ణ, బిజెపి నాయకులు మధుసూదన్ శర్మలు పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ, ఆలూరు రోడ్డులోని మేకవంక ప్రాంతలో ఆదివారం గడ్డివాములు దగ్ధమైన సంఘటన పాఠకులకు విధితమే. వాహిద్, వెంకన్న అనే రైతులు మేక వంక ప్రాంతంలోని వారి పొలాల్లో పశుగ్రాసం కోసం గడ్డివాము, చొప్ప, కందిపొట్టు దాదాపు రూ.4లక్షలు విలువచేసే పశుగ్రాసాన్ని నిల్వ పెట్టుకోగా, దురదృష్టావశాత్తు ప్రమాదానికి గురై దగ్ధమైందని తెలిపారు. సమయానికి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసిందన్నారు. పేద రైతులైన వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ రైతు ప్రత్యేక నిధి ద్వారా సంబంధిత రైతులకు నష్టపరిహారం అందించాలని వారు కోరారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీనివాస్ ఆచారి, బిజెపి నాయకులు కల్లుపోతుల సురేష్, రమేష్, ఆచారి, రంగన్న యాదవ్, వాల్మీకి సాయి ప్రసాద్, తాయన్న ఏకబోటే శ్రీకాంత్, మహేష్, నాయక్, నాగేష్, జాఫర్, ఆరీఫ్, ఉషా, లక్ష్మీ నారాయణ, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల చట్టాలపై వ్యాసరచన పోటీలు

**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీలు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లాలోని పాఠశాలలు,కళాశాలలో విద్యార్థి నీలకు పోలీసులు మహిళల చట్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా చట్టాలు,ఫోక్సో యాక్ట్, సామాజిక మాద్యమాలు,సైబర్ క్రైంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళలు,విద్యార్థినీలకు తెలియజేశారన్నారు. కర్నూలు,ఆదోని,పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లలోని(కర్నూలు సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల,అశోక ఉమెన్స్,కెవిఆర్) కళాశాలలు, పాఠశాలల్లో మహిళా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.

## ఘనంగా మాతా మారెమ్మ ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవం



**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో వెలసిన మాతా మారెమ్మ దేవాలయ ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం గ్రామపెద్దలు,మాతా మారెమ్మ దేవాలయ కమిటీ ఆద్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గత మూడురోజులుగా అమ్మవారికి విశేష పూజలు, హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి కాయ,కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. టిడిపి బిసి సెల్ నాయకులు తలారి విజేయుడు కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఓ శ్రీనివాసులు,టిడిపి నాయకులు విశ్వేశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి,షాంశుద్దీన్,దాసరి శేఖర్,సుంకులమ్మ, పూజారి జయన్న,గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం | 04 మార్చి 2025

# గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలి




**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.కృష్ణగిరి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ముందు సోమవారం సిఐటియూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు సూత్రాలు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయానికి అర్హతలు ఉన్నాయన్నారు.అమరావతికి మార్చడం వలన ఇక్కడి రైతాంగానికి ఉద్యోగులకు కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆయన వాపోయారు.కడపలోనే ప్రధాన కార్యాలయం కొనసాగించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల నాయకులు మాధవ క్రిష్ణ,పురుషోత్తం,విఆర్ఏ సంఘం అధ్యక్షులు ప్రసాదు,మౌలాలి, వెంకటేష్,విఓఎల్ సంఘం మండల నాయకులు రమణయ్య,సయ్యద్, ఎల్లప్ప, ఇంకా పలువురు రైతులు కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలనకై నవోదయం 2.0 కార్యక్రమం

**నాటు సారా తయారీ చట్టరీత్యా నేరం..**

**కోళ్ల బావాపురంలో నాటు సారా పై గ్రామసభ**

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** నాటు సారా పై ప్రజల్లో అవగాహనకల్పించి రాష్ట్రంలో నాటుసార నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించిందని కర్నూలు అసిస్టెంట్ కమీషనర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆర్.హనుమంతరావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కోళ్ల బావాపురం గ్రామంలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా కర్నూలు అసిస్టెంట్ కమీషనర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆర్.హనుమంతరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా వలన అనేక అనర్థాలు ఉన్నాయి, సాంఘికంగా, ఆర్థికంగా, చట్టపరంగా నష్టాలు ఎదుర్కొంటు జీవితాన్ని గడిపే కంటే మీ జీవితాలలో మార్పు తెచ్చుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవోదయం 2.0 ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎక్సైజ్ సి.ఐ రామాంజనేయులు, ఎస్.ఐ జప్రుల్లా, బ్రహ్మణకొట్కూరు ఎస్.ఐ పూజారి తిరుపాలు, పంచాయతీ సెక్రటరీ శివన్న తదితరులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ పంటల సాగుతో అధిక లాభాలు

**(మొదటిపేజి తరువాయి..)**



పంటలను సాగు సాగు చేస్తూ తమ జీవనాలను కొనసాగిస్తున్నారు. ఉద్యానవన పంటల సాగుతో అధిక లాభాలు గడించవచ్చు అని స్థానిక రైతులు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓ కౌలు రైతుతో మేజర్ న్యూస్ ప్రతినిధి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన దస్తగిరి తెలిపిన సమాచారం మేరకు.. గ్రామంలో తనకు స్వంత లేదని.. సొంత పొలం లేకపోయిన గత 20 సంవత్సరాలు స్థానిక భూ యజమానులతో సుమారు 10 ఎకరాలు కౌలుకు తీసుకోని, ఒక ఏకరానికి రూ.25 వేలు కౌలు చెల్లించి రకరకాల పూల పంటలను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాని తెలిపారు. సంవత్సరాంతం ఏదో ఒక పూల 'దిగుబడి వచ్చేట్లు ప్రణాళిక ప్రకారం పంటలను సాగు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక ఎకరం విస్తీర్ణంలో సంపంగి (లిల్లీ) పూలు సాగు చేస్తున్నానని వాటి సాగుకు ఎకరానికి మొక్కలు, బోదేలు. నాటు కూళు ఌ.ఎరువులు చేస్తున్నానని తెలిపారు.మొక్కలు బొదెలు, నాటు కూళు ఌ, ఎరువులకు మొత్తం కలిపి రూ.1 లక్ష ఖర్చు కాగా, సంపంగి గడ్డలు నాటితే 90 రోజుల నుండి 1 నెల వరకు ప్రతి రోజు 100 కెజిలు, 2వ నెల వరకు 50 కెజిలు, 3వ నెలలో 30 కెజిల పంట దిగుబడి వస్తుందన్నారు. మార్కెట్లో డిమాండును బట్టి 1 కెజికి రూ.100 నుండి రూ.200ల వరకు ధర లభిస్తుందని 3 నెలల పంట కాలంలో సుమారు రూ.2 లక్షల దిగుబడి లభించగా ఖర్చులు పోను రూ.1.00 లక్ష ఆదాయం వస్తుందని ఈ పంట కాలం 3 సంవత్సరాలు అని తెలిపారు. అలాగే ఒక ఎకరం విస్తీర్ణంలో బంతిపూల సాగు కోసం వైఎస్సార్ జిల్లా, జి.డి.సత్రం సమీపంలో నాసానిపల్లె గ్రామంలో ఉన్న నర్సరి నుండి ఒక మొక్క రూ.3.00లతో సుమారు 5 వేల మొక్కలు కొనుగోలు చేయడం జరిగిందని, సేద్యం, కలుపు కూళ్లు, కోత కూళ్లు, ఎరువులు , క్రిమిసంహారక మందులకు రూ.80 వేలు ఖర్చు అయ్యిందన్నారు. ఈ పంట దిగుబడి 60 రోజల నుండి ప్రారంభమై ఎకరానికి 500 ల కెజిలతో ప్రారంభమై 1000 కెజిల వరకు ప్రతి రోజు పంట దిగుబడి వస్తుందన్నారు. వీటి ధర మార్కెట్ డిమాండు బట్టి, రూ.50 నుండి 80 వరకు పలుకుంతుందని, ఖర్చులు పోగా రూ.1.00 లక్ష ఆదాయం లభిస్తుందంటున్నాడు. ఈ పూల పంటలను అంతర పంటలుగా కూడా సాగు చేసుకోవచ్చని కౌలు రైతు దస్తగిరి తెలిపారు. ఈ పూల పంటల సాగు కాకుండా ఇంకా తక్కువ ఖర్చుతో పూలతో కలిపి మల్లే సువాసనలను వెదజల్లే మాసుపత్రి, మరువం పంటలను కూడా సాగు చేస్తున్నాని, ఈ పంటలకు ఒకసారి పిలకలు నాటితే ప్రతి 20 రోజలకు ఒకసారి పంట కోత చేసి దిగుబడి పొంద వచ్చునని తెలిపారు. వీటి ధర మార్కెట్లో ఒక కట్ట రూ.30లకు అమ్ముడు పోతుందంటు న్నాడు. వీటిని చాగలమర్రిలో ఉన్న పూల మండీల యజమానులు పోలం వద్దకే వచ్చి తీసుకెళ్తారన్నారు. మిగిలిన పోలంలో అరటి. మల్లె సాగు చేస్తున్నానని దస్తగిరి అంటున్నాడు. కౌలు రైతులకు హార్టికల్చర్ అధికారులు చేయూత నివ్వాలని ఆయన కోరారు. రైతు దస్తగిరి తెలిపిన వివరాల మేరకు ఉద్యానవన పంటలతో ప్రణాళికలతో పంటలు సాగు చేసుకుంటే రైతు పడ్డ కష్టానికి తగిన ఫలితం దక్కుతుందని తెలుస్తుంది. కౌలు రైతు దస్తగిరి తను కౌలుకు తీసుకున్న పది ఎకరాలలో ప్రణాళిక ప్రకారం వివిధ పంటలను సాగు చేస్తూ.. గ్రామంలో రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రైతులకు ఉద్యానవన అధికారులు తమ సహకారాన్ని అందిస్తే తమ జీవితంలో ఎదుగుతామని జనవణ అధికారులు సహకారం అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# దోబీ ఘాట్లు మంజూరు చేయాలని కలెక్టర్ కువినతి




**జిల్లా కలెక్టర్ ను కలిసిన రజక సంఘం నాయకులు**

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారిని సోమవారం రజక సంఘం నాయకులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మర్యాదపూర్వకంగా కలిశారు.అఖిలభారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడునాగేంద్ర, ఉపాధ్యక్షులు అమడాల రమణ, జిల్లా నాయకులు కంబగిరి, ఆళ్లగడ్డ మండల నాయకుడు అదినరసింహుడులు కలిసిన వారిలో ఉన్నారు. జిల్లాలో ధోభి ఘాట్లుకుసంబంధించి కొత్తవి మంజూరు చేయమనీ గతం లో నిర్మించబడిన వి మరమ్మతులు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# ప్రమాద స్థల పరిశీలన



**పరిశీలిస్తున్న ఈఒపిఆర్‌డి,టిడిపి నాయకులు**

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణం లోని పాత బస్టాండ్ లో ప్రమాదవశాత్తు పూల అంగళ్ళుదగ్ధమైన విషయం తెలిసిందే.సోమవారం ఈ ప్రమాద స్థలాన్ని ఈఓపిఆర్‌డి, మేజర్ గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారి తాహీర్‌హుసేన్,టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌బాషలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో గ్రామ పంచాయితీ స్థలంలో గత కొన్ని ఏళ్ళుగా ఏర్పాటు చేసుకున్న పూల అంగళ్ళు దగ్ధమయ్యాయని,ఈ ప్రభుత్వ స్థలం గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి ఈ స్థలంలో ప్లాట్ పారమ్ లేదా పక్కా రూముల నిర్మాణాలు చేపట్టే విషయమై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది,టిడిపి నాయకులు కొలిమి హుసేన్ వలి,మౌళాలి,హనీఫ్,అగ్ని ప్రమాద బాధితులు పాల్గొన్నారు.

# రాయలచెరువులోని జంతు కళేబరాన్నితొలగించిన అధికారులు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధి లోని చిన్న తుంభళం గ్రామానికి సమీపంలో ఉన్న రాయల చెరువులో జంతు కళేబరాలు పడి ఉన్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక ప్రజలు పాత్రికేయులు అధికారులు దృష్టికి విష యాన్ని తీసుకొచ్చారు. విషయాన్ని తెలుసు కున్న వేంటనే మండల ఇవోఆర్డీ జయరా ముడు ఆదేశాలు మేరకు సోమవారం చిన్నతుంభళం గ్రామపంచాయతీ కార్యదర్శి దస్తగిరి.మరోఇద్దరు పంచాయతీ కార్యదర్శిలు. చెరువు మత్స్యకారులు సంఘం యాజమాన్యం సభ్యులు హుటాహుటిన గ్రామ చెరువు వద్దకు వెళ్లి చెరువునీటిలో పడి ఉన్న జంతు కళేబ రాలను పరిశీలించారు.అనంతరం జంతు కళేబరాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి నట్లు మండల ఇవోఆర్డీ జయరాముడు తెలిపారు. గ్రామంలో ఎవరైన మృతి చెందిన జంతువుల కళేబరాలను చెరువు నీటిలో పడవేసినట్లయితే అటువంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.

# ఉరేసుకుని యువకుడి బలవన్మరణం

**- ఆదోని శివశంకర్ నగర్ లో విషాదం**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:**



**ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడు.(ఫైల్ ఫోటో)**

పరీక్షలు సరిగా రాయలేదని మనస్తాపం చెంది ఓ యువకుడు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. ఆదోని పట్టణం శివశంకర నగర్ కు చెందిన దాసరి మురళి (24) అనే యువకుడు సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం రోజున జరిగిన ఓపెన్ డిగ్రీ కామర్స్ పరీక్షను సరిగా రాయలేదన్న బాధతోనే ఇంట్లో ఉరి వేసుకుని మురళి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ దుర్ఘటనతో పట్టణంలోని శివశంకర్ నగర్ లో విషాదం అలుముకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన కెఎంసి పిజి విద్యార్థులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** వైద్య రంగంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఇందులో కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ చూపించారు. జనరల్ సర్జరీ విభాగంలో డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించారు. డాక్టర్ తేజేశ్వర్‌రెడ్డి రెండవ ర్యాంక్ సాధించగా, డాక్టర్ శివనాగజ్యోతి మూడవ ర్యాంకును సాధించారు. ఫోరెన్సిక్ విభాగంలో డాక్టర్ అభినయ్ మొదటి ర్యాంకును, మైక్రోబయాలజీ విభాగంలో డాక్టర్ వైష్ణవి రెండవ ర్యాంక్, పెథాలజీ విభాగంలో డాక్టర్ హిమబిందు రాష్ట్రంలో మొదటి ర్యాంక్, అనాటమీ విభాగంలో డాక్టర్ జోసిలిన్ పొనుగూరి మూడవ ర్యాంకును సాధించారు. ఫార్మకాలజీ విభాగంలో డాక్టర్ శివరంజని థియరీలో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో డాక్టర్ అయేషా రాష్ట్రంలో 4వ ర్యాంకును, డాక్టర్ హారిక రాష్ట్రంలో 5వ ర్యాంకును సాధించారు. రాష్ట్ర స్థాయిలో విశేష ప్రతిభ చూపించి కర్నూలు మెడికల్ కళాశాలకు పేరు సాధించిన వైద్య విద్యార్థులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ అభినందించారు. ర్యాంకులు సాధించడంలో వారికి సహాయపడిన విభాగాధిపతులను, అధ్యాపక బృందాన్ని కూడా ఆమె అభినందించారు.



**డా. తేజేశ్వర్‌రెడ్డి, సర్జరీలో రెండవ ర్యాంక్**



**డా శివ నాగజ్యోతి సర్జరీ విభాగంలో 3వ ర్యాంకర్**



**కమ్యూనిటీ మెడిసిన్ నుండి డా. అయేషా స్టేట్ 4వ ర్యాంక్**



**డా. హారిక స్టేట్ 5వ ర్యాంక్**



**మైక్రో బయాలజీ విభాగం నుండి డా. వైష్ణవి స్టేట్ సెకండ్ ర్యాంక్**

## అహోబిలం బ్రహ్మోత్సవాలకు మార్కెట్ ప్రసాద్ కు ఆహ్వానం



**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** అహోబిలం లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 3 నుంచి ఆరంభం కానున్నాయి. ఇందులో భాగంగా పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ నియమానుసారం శ్రీకార్యం పద్మనాభచారి యన్ సూచనలతో మేనేజర్ మురళీధరన్ ఆదేశాలతో మార్కెట్ ప్రసాద్‌ను సోమవారం ఏవో సుదర్శన్ స్వయంగా ఇంటికివెళ్లి ఆహ్వానించారు.అనంతరం మార్కెట్ ప్రసాద్ మాట్లాడుతూ అద్వితీయమైన ఆనందంతో, కృతజ్ఞతాభావంతో, నేడు శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి మరియు శ్రీ అహోబిల మఠం 46వ పీఠాధిపతి వారి అనుగ్రహం నాకు లభించిందని మార్కెట్ ప్రసాద్ అన్నారు .అహోబిలం బ్రహ్మోత్సవం - 2025 ఆహ్వాన పత్రాన్ని వి. సుధర్షన్ స్వామి (మనియమ్ ధార్/అడ్మినిస్ట్రేషన్) వారి పవిత్ర హస్తాల నుండి స్వీకరించే సౌభాగ్యం కలిగిందని అన్నారు .అహోబిలం బ్రహ్మోత్సవాలకు సరిపడు కూరగాయలు నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా పూర్తిగా అందించడం జరుగుతుందన్నారు. అహోబిలం బ్రహ్మోత్సవాలకు ప్రతి సంవత్సరం మార్కెట్ ప్రసాద్ కూరగాయల వితరణ చేస్తున్న విషయం విధితమే..

## ఇటుకుల బట్టీలపై చర్యలు తీసుకోవాలి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూన్న ఇటుకల బట్టీలపై చర్యలు తీసుకుని,అదేవిధంగా పనిచేస్తూ మరణించిన 8 మంది కార్మికుల మరణాలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐటియుసి తాలూకా కార్యదర్శితిమ్మగురుడు పట్టణ కార్యదర్శి విజేంద్ర , సహాయ కార్యదర్శి ఎల్లప్ప, శివలు డిమాండ్ చేశారు. సోమవారం వారు సబ్ కలెక్టర్ కువినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రహదారిపై వెళ్లే వాహనాలకు బట్టీలు నుంచి వచ్చే కాలుష్యం,మట్టి,పొగ వల్ల ప్రమాదాలు జరిగి ప్రజలు మరణిస్తున్నారని వారు ఆరోపించారు.సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు సబ్ కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇటుకుల బట్టిలపై సమగ్ర విచారణ చేపడతామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.



సబ్ కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

## దిల్లానా 2025 పోస్టర్ ఆవిష్కరణ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మార్చి 21 మరియు 22, 2025 తేదీల్లో ప్రతిష్టాత్మక సాంకేతిక మరియు సాంస్కృతిక మహోత్సవం“దిల్లానా 2025” ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ సోమవారంకళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో వివిధ విభాగ అధిప తుల సమక్షంలోఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా కళా శాల ఛైర్మెన్ ఎస్.వెంకటరామరెడ్డి మరియు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.దినేష్ రెడ్డి, ప్రత్యేక అతిథులుగా అకడమిక్ కో..ఆర్డినేటర్ బి.సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రిన్సిపాల్ పి.మల్లికార్జున రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ పి.శంకర్ బాబు,అకడమిక్ డీన్ వై.హరిప్రసాద్ రెడ్డి ,డిప్లొమా ప్రిన్సిపాల్ ఎం.రామ్ సుబ్బారెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రోత్సాహం అందించనున్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా పోస్టర్ ప్రెజెంటేషన్ పేపర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, టెక్నికల్ క్విజ్ లాంటి సాంకేతిక పోటీలు మార్చి 21న నిర్వహించబడతాయి. విజేతలకు రూ.2లక్షల విలువైన బహుమతులు అందించనున్నారు.మార్చి 22న విద్యార్థులకు ప్రతిభను ప్రదర్శించే అవకాశంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు. భారతదేశంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని నిర్వాహకులు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్-ఆర్టిఫీషియల్ ఇం టెలిజెన్స్ విభాగాధిపతి ఎం.సుబ్బారెడ్డి మరియు సహా-నిర్వాహకులుకే.లక్ష్మీనరసింహ కోరారు.

## సిపిఎం నాయకులపై భూఆక్రమణ కేసు నమోదు

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్:** కర్నూల్ నగర శివారులోని కల్లూరు గ్రామ పంచాయతీలో పరిధిలో ఉన్న 4.27 ఎకరాల భూమిని ఆక్రమించిన సిపిఎం నాయకులపై కేసు నమోదు చేసినట్లు నాల్గవ పట్టణ పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కల్లూరు గ్రామపంచాయతీలోని సర్వేనెంబర్ 70/1 సర్వే నంబర్ భూమి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి వంశపారంపరంగా వచ్చిన భూమిని సోమవారం సిపిఎం నాయకులు రాముడు గోపాలు మరో 20 మంది కలిసి ఆక్రమించి అక్కడ ఉన్న నంబర్ రాళ్ళను తొలగించి గుంతలు త్రవ్వారని అక్కడికి వెళ్లిన భూ యజమానుల చంపుతామని సిపిఎం నాయకులు బెదిరించారని వారు తెలిపారు. దీంతో భూ యజమాని వెంకటేశ్వర్లు అతని కుటుంబ సభ్యులు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంకటేశ్వర్లు అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిపిఎం నాయకులు, కార్యకర్తలపై భూఆక్రమణ, బెదిరింపులు, ఆస్తి నష్టం సంబంధించిన పలు సెక్షన్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నాలుగవ పట్టణ పోలీసులు తెలిపారు.



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ పట్ల హర్షం-టిడిపి



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం దేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 2025 26 సంవత్సరం నకు సంబంధించి ఏర్పాటు చేసిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్లోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాల వారికి అనుకూలంగా రాష్ట్రఅభివృద్ధిప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఏర్పాటు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ బిసి సెల్ ఫోక్ పర్సన్ సల్లా నాగరాజు మాట్లాడుతూ ముందుగా చాగలమర్రి మండల ముస్లిం సోదరులకు రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓబీసీ అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయం విద్య వైద్య పారిశ్రామిక రంగాలతో పాటు రాజధాని ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడంపట్ల చంద్రబాబు గారి పాలన అధ్యక్షత విజన్ అద్దం పట్టేలా కనిపిస్తున్నాయని అన్నారు.

## శ్రీలేఖ కుటుంబానికి ప్రభుత్వ సాయం-ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చెట్టు విరిగి బాలికలపై పడటంతో ఎనిమిది మంది బాలికలు తీవ్రంగా గాయపడి కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటు బాలికలలో ఎనిమిదివ తరగతి విద్యార్థిని శ్రీలేఖ ఆదివారం కోలుకోలేక మృతి చెందిన సంగతి తెలిసిందే, బాలిక మృతి వార్త తెలియగానే జిల్లా కలెక్టర్ రంజిత్ బాష, డిఈఓ.శ్యాముల్, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తదితర మండల అధికారులు, పాఠశాల సిబ్బంది ప్రతేక చర్యలు తీసుకొని బాలికలకు మెరుగైన వైద్యం అందించెందుకు చేసిన కృషి ఫలితం లేకుండా పోయింది అందులో శ్రీలేఖ మృతి చెందడం అందరిని కలచివేసింది, ఎంతగా అంటే స్వయంగా డిఈఓ శ్రీలేఖ అంత్యక్రియలలో పాల్గొని పాడే మోసెంతగా ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేసింది. బాలిక మృతి చెందడంతో బాలిక కుటుంబానికి తీరనిలోటని దాని ఎవరు పుడచ్చలేరని డిఈఓ. శ్యామ్యూల్ అన్నారు. అందుకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవతో ఐదు లక్షల చెక్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా బాలిక కుటుంబానికి పాఠశాల సిబ్బంది, టీడీపీ నాయకుల సమక్షంలో అందించారు. అనంతరం ప్రమాద స్థలానికి పరిశీలించి ఇటువంటి ప్రమాదలు పునరావృతం కాకుండా జాగ్రత పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, డిఈఓ శ్యామ్యూల్, మండల విద్యాధికారులు, పాఠశాల సిబ్బంది, టీడీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్, డా,, చిన్న తిమ్మప్ప, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీలేఖ కుటుంబానికి ఐదు లక్షల చెక్కును అందిస్తున్న డిఈఓ శ్యామ్యూల్, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

## త్వరితగతిన ప్రజల సమస్యలను పరిష్కరించండి

● ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఆదోని సబ్ కలెక్టర్

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ‘ఎలాంటి అలసత్వం లేకుండా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి’ అని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఇప్పటివరకు శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు, పెండింగులో ఉన్న వాటిపై ఆరా తీశారు. ఆ తర్వాత ఆదోని డివిజన్ వివిధ ప్రాంతాల ప్రజల నుంచి సమస్యల దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ప్రజల అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అలాగే పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సబ్ కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం వహించేవారిపై అదేవిధంగా పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హెచ్చరించారు. మండలాల ప్రజల నుంచి వచ్చిన సమస్యలులో కొన్ని:దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కౌతాళం మండలం వల్లూరు గ్రామానికి చెందిన ఆనంద్ అనే వ్యక్తి అర్జీ ఇచ్చారు. అలాగే ఆదోని పట్టణానికి చెందిన రాము అనే వ్యక్తికి సంబంధించిన సర్వే నెంబర్ 337లో 1.19 ఎకరాల భూమి వారసత్వంగా వచ్చిందని, ప్రస్తుతం సదరు భూమి రెవెన్యూ రికార్డుల్లో తన పేరు మార్పు అయ్యింది. అయితే వ్యవసాయశాఖ కార్యాలయం రికార్డుల్లో మాత్రం మా పెద్దల పేరు అలానే చూపిస్తుంది. కనుక విచారణ చేసి నా పేరును నమోదు చేయాలని అర్జీ ఇచ్చారు. అదేవిధంగా ఆదోని పట్టణం 25వ వార్డు క్రాంతి నగర్ లో నూతనంగా నిర్మించిన వంతెన నిర్మాణ ప్రదేశంలో.. రాత్రి సమయాల్లో విద్యుత్ దీపాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. విద్యుత్ పోల్ ఏర్పాటు చేయాలని కోరుతూ పట్టణానికి చెందిన నాగేంద్ర రెడ్డి అనే వ్యక్తి అర్జీ సమర్పించారు. అలాగే మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన రాజశేఖర్ కి సంబంధించిన సర్వేనెంబర్ 548 / ఏ లో రెండు ఎకరాల భూమి కొనుగోలు ద్వారా సంక్రమించినది. ప్రస్తుతం సదరు భూమి ఆన్ లైన్ లో పేరు నమోదు చేయవలసినదిగా ఆయన అర్జీలో కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్ పెక్టర్ సర్వేయర్స్ శ్రీనివాసరాజు, వేణు సూర్య, డిఎల్పిఓ నూర్జహాన్, ఆర్ డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, డిప్యూటీ డీఈఓ వెంకటరమణారెడ్డి, డిప్యూటీ డీఎం హెచ్ఓ సత్యవతి, ఉప తాసీల్దార్లు గుండాల నాయక్, వలి భాష, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కోతకై వలస వెళ్ళిన కూలీలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన 25 కుటుంబాలకు పైగా వ్యవసాయ కూలీలు సోమవారం రాత్రి టెంపులో ఓంగోలు జిల్లా అద్దంకి పట్టణ ప్రక్కన ఉన్న గ్రామాల్లో పోగాకు పంట కోత కోయడానికి వెళ్లిపోతున్నామని కూలీలు మంచోది శాంతి రాజు. రంగన్న. బోగ్గుల ఏసేపు మరికొందరు తెలిపారు. అలాగే గ్రామంలో వ్యవసాయ పనులు ముగియడంతో ఒక వైపు పనులు లేక పోవడంతో తమతమ కుటుంబాలను పోషించుకొనేందుకు వలస వెళ్లక తప్పడం లేదని పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక మరోవైపు చేసిన అప్పులను తీర్చేందుకు ఇంటికి తాళం వేసి తమ పిల్లలతోపాటు మూటాముల్లె సర్దుకోని సూదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నట్లు మరి కొందరు తెలిపారు. ప్రభుత్వం కూలీలకు ఉపాధి పథకం ద్వారా ఉపాధి పనులు కల్పిస్తున్న సక్రమంగా వేతనాలు రాకపోవడంతో తాము వలసబాట పడుతున్నామని వ్యవసాయ కూలీలు వాపోయారు.



సూర్య



# శేష వాహనంపై ఊరేగిన గోదారంగనాథ స్వామి



శేష వాహనం పై ఆశీనులైన గోదా రంగనాథ స్వామివార్లు

- ఘనంగా ద్వితీయ వార్షికోత్సవం
- మాడవీధుల్లో ఊరేగిన స్వామి వారు
- ఆధ్యాత్మిక వాతావరణంలో ఓలలాడిన గోదారంగనాథుల ఆలయ ప్రాంగణం

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** కర్నూలు నగర శివారులో వెలసిన శ్రీ గోదా రంగనాథ స్వామి ఆలయ ద్వితీయ వార్షికో త్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. సోమవారం స్వామి, అమ్మవార్లను శేష వాహనంపై ఊరేగించారు. ఆలయ మాడ వీధుల్లో ఊరేగి ంపు నిర్వహించారు. ఊరేగింపు కనుల విందుగా సాగింది. మేళ తాళాలతో స్వామి వారిని ఊరే గించారు.అంతకు ముందు ఆలయంలోస్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ద్వితీయ వార్షికోత్సవాల్లో భాగంగా విశేష కార్యక్రమాల ను నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా ఈ ఆలయంలో నిత్య కళ్యాణం నిర్వహిస్తూ వస్తున్నారు.



శేష వాహనం పై ఊరేగుతున్న గోదా రంగనాథ స్వామి వార్లు

ద్వితీయ వార్షికోత్సవాల్లో భాగంగా గోదా రంగనాథుల కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించబోతున్నట్లు ఆలయ నిర్వాహకులు నాగరాజుగుప్త తెలిపారు.



గోదా గోకులం మాడ వీధుల్లో కల్ప వృక్ష వాహనం పై ఊరేగుతున్న శ్రీవారు

# వేసవిలో త్రాగునీటి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి




మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళిక రూపొందించి ఆ మేరకు బోర్‌వెల్స్ డీపనింగ్, ఫ్లషింగ్, పైపులైన్ల మరమ్మతులను చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది చేపట్టిన పి4 సర్వే 15 శాతం పెండింగ్‌లో ఉందని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 38శాతం ఎంఎస్ఎంఈ సర్వేతో పాటు వర్క్ ఫ్రం హోం, తదితర సర్వేలన్నీ నిర్ణీత కాల వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. శిరివెళ్ళ మండలంలో అన్ని పారామీటర్ల సర్వేలో వెనుకబడి ఉందని పనితీరు మెరుగుపరుచుకుని వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఖచ్చితంగా ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయంలో పిల్లల ఆరోగ్యం సరిగా చూసుకోవడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూపరంగా భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రీ సర్వే, మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారానికి తహశీల్దార్లు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

**ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్ టాక్స్ సరైన పద్దుకు జమచేయండి :**

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం నుంచి మినహాయింపయ్యే సర్వీస్ ట్యాక్స్ సరైన పద్దు కింద జమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతం నుంచి ప్రతినెల సర్వీస్ ట్యాక్స్ చెల్లిస్తున్నారా లేదా ఒకవేళ మినహాయింపు అయ్యే ఈఎస్ఐ సర్వీసు ట్యాక్స్ ఏ పద్దు కింద జమ అవుతుందనే అంశాలపై జిల్లా అధికారులకు అవగాహన ఉండాలన్నారు.

# జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో సత్తాచాటిన గురురాజా విద్యార్థి



జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న షేక్షావలిరెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా కంచికచెర్లలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి ఓజో రంగసాయి సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని పాఠశా ల డైరెక్టర్ పి.షేక్షావలిరెడ్డి తెలి పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 1, 2వ తేదీల్లో కృష్ణా జిల్లా కంచికచర్లలో 11వ ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. అండర్ -14సబ్ జూనియర్ విభాగంలో నంద్యాల గురురాజా పాఠశాల విద్యార్థి ఓజో రంగసాయి చత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించారు. రాష్ట్ర స్థాయిలో సత్తాచాటి జాతీయ స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈనెల 27, 28, 29వ తేదీల్లో ఒరిస్సాలోని కటక్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈసందర్భంగా చక్కటి కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులను, ప్రతిభ చాటిన విద్యార్థినిని షేక్షావలిరెడ్డితో పాటు పలువురు అభినందించారు.

# నాటుసారాను సమూలంగా నిర్మూలించాలి

- నాటుసారా తయారీపై టోల్ ఫ్రీ నెం : 14405కు కాల్ చేసి సమాచారమివ్వండి
- నవోదయం 2.0 పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే నవోదయం 2.0 కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో సమూలంగా నాటుసారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా నాటుసారాను నిర్మూలిం చడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే.. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే..

**టోల్ ఫ్రీ నెం :** 14405 కు కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చ డంలో తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ వెంకట నారాయణమ్మ, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, ఎస్ ఐ ఇంద్రకరణ్ తేజ, హెడ్ కానిస్టేబుల్ సాయి బాబా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రంగనాథ స్వామి దేవాలయం హుండీ లెక్కింపు



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులికొండ రంగ నాథ స్వామి దేవాలయం హుండీ లెక్కింపు సోమవారం కార్యనిర్వాహణ అధికారి వీరయ్య, ఆలయ కమిటీ ఛైర్మన్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో లెక్కింపు చేశారు. ముందుగా స్వామివారికి ఆకుపూజ, భిల్వార్చన, పంచామృతాభిషేకం, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణ అధికారి వీరయ్య మాట్లాడుతూ, రంగనాథ స్వామి దేవస్థానంలో హుండీ లెక్కించగా, రూ.8,62,679లు వచ్చినట్లు ఆయన తెలిపారు. పర్యవేక్షణ అధికారి బి.వి. నరసయ్య ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, శ్రీభ్రమరాంబిక సేవా సమితి ఆదోని, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.